## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:30 | శుక్రవారం అక్టోబర్ 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- సింగిల్ విండో ద్వారా అనుమతులు..
- భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం
- పారిశ్రామికవేత్తలకు గార్డియన్‌గా ఉంటాను
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలి
- సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా
- సమాఖ్య గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




“తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు, భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తాం. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి” అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.
హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో ఆయన మాట్లాడుతూ, సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతోపాటు, పారిశ్రామిక పార్కుల ద్వారా భూమి, అవసరమైన విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శాంతిభద్రతలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అత్యంత అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

2లో

## నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం

- నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం కల్పిస్తాం దివ్యాంగుల పునరావాసానికి కేంద్రం అండగా ఉంటుంది బస్తర్‌లో 200కుపైగా భద్రతా శిబిరాలు సేవా కేంద్రాలుగా మార్పు: అమిత్ షా



2లో

## సుప్రీం వరకు పాదయాత్రలా..

### వెంటనే సమాధానం చెప్పండి

రాహుల్ గాంధీపై కోర్టు ఆగ్రహం



2లో

## సింగరేణిని భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



దేశ రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయని.. ఈ మార్పులే రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పైన మండిపడ్డారు సింగరేణిని రేవంత్ రెడ్డి ప్రైవేటీకరణ చేస్తారన్న కేటీఆర్ ఆరోపణలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. సింగరేణిని భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ పార్టీనేనని.. తప్పులన్నీ వాళ్లు చేసి, వాటిని తమపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని పొంగులేటి విమర్శించారు. సింగరేణిలో 18 గనులు మూతపడడానికి కారణమైన బీఆర్ఎస్.. ఇప్పుడు మొసలికన్నీరు పెట్టుకుంటోందని విమర్శించారు.

## సరస్ మేళా..

### మార్కెట్ ఏర్పాటుకు అవకాశం

- ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి: చంద్రబాబు.
- మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరు.
- విజయవాడలో జాతీయ సరస్ మేళా ప్రారంభం.
- గ్రామీణ మహిళల ఆదాయం పెంచడమే లక్ష్యం.
- పొదుపు సంఘాలు అంతర్జాతీయ బ్రాండ్లుగా ఎదగాలి.



## విజయవాడలో జాతీయ సరస్ మేళా.. ప్రారంభించిన రాష్ట్రపతి



2లో

## ‘రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి’..

### సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ



2లో

- రూ.3 వేల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని ఆపాలి: కేటీఆర్.
- సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ.
- ఛోత్రా లాజిస్టిక్స్‌తో ఒప్పందాలపై ప్రశ్నలు.
- సింగరేణి ఒప్పందాలు బయటపెట్టాలని డిమాండ్.
- కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలి.

## ‘సింగరేణి’ని ప్రైవేటీకరణ చేయబోం.. చేయబోనివ్వం: మంత్రి శ్రీధర్‌బాబు




2లో

- »సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు:
- »సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు పెట్టింది.
- »సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు.
- »కార్మికుల సంక్షేమంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే హక్కు లేదు.
- »యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపిస్తాం.

# సంపాదకీయం

## మోదీపై బద్ధ వ్యతిరేకత ఇంకా రాలేదు!

తరువాత ఏమిటి? నిరసనల వెల్లువలో ఉన్న మనం ఇకపై ఏం చేయాలి? బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని, ఏమంత రుచిగా లేని కాఫీ తాగుతూ నాలో నేను నిశితంగా, లోతుగా తర్కించుకున్నాను. ఈ ప్రశ్న అడిగేందుకు ఇది సందర్భోచిత సమయం కూడా. అక్టోబర్ 12న డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా వర్ధంతి. ఆయన చెప్పిన ఒక సత్యాన్ని మనం విస్మరించకూడదు. అదేమిటంటే 'ఒక సజీవ ప్రజా సమూహం ఐదు సంవత్సరాలు వేచి ఉండదు' అని. పోలీసులు గత పదిరోజులలో ఐదుసార్లు నన్ను నిర్బంధించారు-- పట్టుకున్నారు, లాక్కెళ్లారు, నెట్టివేశారు, పోలీస్‌వ్యాన్‌లోకి విసిరివేశారు. ఎందుకు? భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపినందుకు!

సుప్రీంకోర్టు దాకా సాగిన నిరసన ప్రదర్శనలో పాల్గొని మేము వెనక్కు వచ్చి బెంగాలీ మార్కెట్‌లో కూర్చుని కాఫీ సేవనంలో సేదతీరిన సందర్భమది. న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కాదు అది. న్యాయస్థానాలపై ఒత్తిడి చేసే ప్రయత్నం కూడా ఎంతమాత్రం కాదది. గత వారాంతంలో ఢిల్లీ వీధులలో అభాసుపాలైన సుప్రీంకోర్టు గౌరవాన్ని ఉద్ధరించేందుకు జరిగిన ప్రయత్నమే ఆ నిరసన ప్రదర్శన. అడుగడుగునా కర్ఫ్యూ అమల్లో ఉన్న జాతీయ రాజధానిలో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఈ దేశ పౌరులుగా మాకు హక్కు ఉన్నదనే సత్యాన్ని చాటి చెప్పేందుకు నిర్వహించిన నిరసన అది. ఎటువంటి క్షణమది? ఒక భీతావహ పరిస్థితిని మేము చవి చూశాము.

సరే, తదుపరి చర్య ఎలా ఉండాలి? సీఈసీ వ్యతిరేక ఉద్యమం విస్తరించాల్సి ఉన్నది-- భౌగోళికంగా, సామాజికంగా. ఆసేతుహిమాచలం అన్ని ప్రాంతాలకు ఈ ఉద్యమాగ్ని వ్యాపించాలి. సమస్త సామాజిక శ్రేణులూ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలి. వీధులలో రోజూ యథావిధిగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ కొన్ని కొత్త కార్యాచరణ పద్ధతులను రూపొందించుకోవాలి. వ్యవస్థాగతంగా ఒత్తిళ్లు తీసుకువచ్చేందుకు తోడ్పడే అంశాలను గుర్తించాలి. ఉపయోగించుకోవాలి. నిరసన వ్యూహమూ, ఎత్తుగడలు రూపొందించుకుంటూ గమ్యమూ, దాన్ని చేరే మార్గాన్ని అర్థం చేసుకోవడం లక్ష్య సాధనకు విశేషంగా తోడ్పడగలదు.

రాజనీతి శాస్త్రవేత్త సుహాస్ పల్షీకర్ ప్రస్తుత నిరసనలను 'పునర్ ప్రజాస్వామ్యీకరణ'గా అభివర్ణించారు. నిర్వీర్యమైన పలు రాజ్యాంగ వ్యవస్థలను పునరుద్ధరించేందుకు అదొక మార్గమని ఆయన పేర్కొన్నారు. 2014లో ప్రారంభమైన (నేను తరచూ పేర్కొనే) 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనే దుష్ట ప్రక్రియ పర్యవసానాలే మన రాజ్యాంగ వ్యవస్థల వైఫల్యాలు. చిత్రమేమిటంటే 'ప్రజాస్వామ్యాన్ని స్వాధీనం చేసుకోవడం' అనేది పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతులలోనే జరిగింది. ఇందుకొక కీలక ఉపకరణం 'ఎన్నికలపై గుత్తాధిపత్యాన్ని సాధించడం'. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి కొత్త నిబంధనలతో ఎన్నికల సంఘం తమకు అనుకూలంగా వ్యవహరించేలా చేసుకోవడం సంభవించింది. సరే, దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీని దుర్వినియోగపరచడం ఉండనే ఉంది. తుదకు ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్), నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం--ఒకే ఎన్నిక మొదలైన వాటితో ఎన్నికల వ్యవస్థను ఎటువంటి మినహాయింపు లేకుండా స్వాయత్తం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారతీయ జనతా పార్టీకి శాశ్వత మెజారిటీ లభించేలా చేసేందుకే ఇవన్నీ జరుగుతున్నాయి. ఇదిగో ఈ దుర్మార్గ, రాజ్యాంగ విరుద్ధ పన్నాగాలకు వ్యతిరేకంగానే ప్రస్తుత నిరసనలు ప్రజ్వరిల్లాయి.

ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే ఈ నిరసనలు. ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధంగా అమలు కావాలన్నదే వాటి ఏకైక లక్ష్యం. నిరసనకారులకు ఉమ్మడిగా ఒక అధికారిక ప్రణాళిక లేకపోయినప్పటికీ మూడు డిమాండ్ల విషయంలో వారి మధ్య పూర్తి ఏకీభావం ఉన్నది. వాటిలో మొదటిది-- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా లేదా అభిశంసన. భారత ఎన్నికల సంఘం పనితీరు రాజ్యాంగబద్ధంగా ఉండేలా చేసి, దాని విశ్వసనీయతను పునరుద్ధరించే దిశగా ఇదొక ప్రతీకాత్మక చర్య. రెండవది-- 'సర్' ఉపసంహరణ. తద్వారా, ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద ఓట్ల తొలగింపును నిరర్థకం చేయడం. మూడవది-- ఎన్నికల సంఘం కమిషనర్లుగా ఎవరినైనా నియమించేందుకు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి నిర్నిబంధ అధికారాలను ఇచ్చిన 'ఎన్నికల కమిషనర్లు (నియామకం, సేవా నిబంధనలు, పదవీ కాలం) చట్టం--2023' రద్దు.

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయబద్ధంగా జరగాలన్న ఆకాంక్షే ఈ డిమాండ్లకు ప్రాథమిక ప్రేరణ. కనీసం, 2014లో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చిన ఎన్నికల మాదిరిగా భారత పార్లమెంటరీ, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయవిహితంగా జరగాలని 'సర్' వ్యతిరేక ఆందోళనకారులు ఆశిస్తున్నారు. అంతకు తక్కువగా ఏదీ వారికి ఆమోదయోగ్యం కాదు, కాబోదు.

ఈ నిరసనలు ఎన్నికల సమగ్రత పునరుద్ధరణకే గానీ 'పాలన మార్పు' (రెజిమ్ ఛేంజ్) కోసం కాదనే వాస్తవాన్ని గుర్తించాలి. నిరసనల వెనుక ఉన్న వివిధ శక్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెన్వెంటనే దిగిపోవాలని కోరుకుంటూ ఉండవచ్చుగానీ సామాన్య పౌరులను అసంఖ్యాకంగా వీధులలోకి తీసుకువచ్చింది మోదీ పట్ల బద్ధ వ్యతిరేకత కానేకాదు. ఇంతవరకు అటువంటి వ్యతిరేక భావం ప్రజల్లో లేదు. ప్రజాస్వామికంగా, శాంతియుతంగా అధికార బదిలీకి వెసులుబాటు నిచ్చే న్యాయబద్ధమైన వ్యవస్థ పునరుద్ధరణ లక్ష్యమే సామాన్యులను ఆందోళనా పథంలోకి నడిపిస్తోంది. ఇప్పటికైతే ఇదే సత్యం. వారి లక్ష్యం ప్రజాస్వామికమైనది. అది నెరవేరి తీరాలి. అది నెరవేరేందుకు దోహదం చేసే మార్గాలు అన్నీ మూసుకుపోతే జరిగేదేమిటి? ప్రస్తుత ఆందోళనలు పాలన మార్పునకై ప్రజా తిరుగుబాటుగా పరిణమిస్తాయి. అదే సంభవిస్తే పౌరులు, వ్యవస్థలు భారీ మూల్యం చెల్లించవలసిరావడం అనివార్యమవుతుంది. ఇటువంటి స్థితిని ఊహించడమే భీతావహం గొల్పుతోంది.

నిరసనలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రజాస్వామిక శక్తుల, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ ఆందోళనలలో పాల్గొంటున్న శక్తుల పునర్వ్యవస్థీకరణ ఎంతైనా అవసరం. ఇప్పటివరకు ఈ నిరసనలు 'స్వతస్సిద్ధ సమన్వయం'కు ఒక ప్రామాణిక ఉదాహరణగా ఉన్నాయి. ఒక ప్రధాన వ్యక్తి లేదా సంస్థ ఆదేశం లేదా కీలక సమన్వయం లేకుండానే క్రమబద్ధమైన సామూహిక కార్యాచరణగా ఈ నిరసనలు అయత్నకృతంగా రూపుదాల్చాయి. నిరసనలలో పాలుపంచుకుంటున్న భిన్న శక్తులు పరస్పరం ప్రతిస్పందించుకుంటున్నప్పుడు వారి కార్యాచరణలు ఎటువంటి ఉద్దేశపూర్వక ప్రణాళిక లేకుండానే ఏకీకృతమవుతాయి. 'బాధ్యతాయుత పౌరులు' (ఈ వ్యాసకర్త కూడా వీరిలో ఒకరు) ఇచ్చిన పిలుపూ ఆందోళనా శక్తుల స్వతస్సిద్ధ సమన్వయానికి దారితీసింది. మా పిలుపుతో అక్టోబర్ 2 నుంచి 4 వరకు ప్రజలు వీధులలోకి వచ్చి ఉవ్వెత్తున నిరసన తెలిపారు. అక్టోబర్ 10న జరిగిన ఆందోళనలకు సీజేపీ పిలుపునిచ్చింది. ఇండియా కూటమి భాగస్వామ్యపక్షాలు అక్టోబర్ 6 నుంచి 12 దాకా ప్రతిరోజూ ఆందోళనలు నిర్వహించాయి. ఇవేవీ సమన్వయ నిర్ణయాలతో జరిగినవి కావు. అయితే వాటన్నిటి ఉమ్మడి ఫలితం ఒక వాద్య సమ్మేళనం ప్రభావాన్ని లేదా ఒక రిలే రేస్‌ను తలపించాయి. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను ఒక విలక్షణ సామూహిక స్ఫూర్తితో నిర్వహించారు. నిరసనకారుల డిమాండ్లను కించిత్ కూడా అంగీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుంటే ఆందోళనకారులు తమ ప్రయత్నాలను మరింతగా సమన్వయం చేసుకునే మార్గాన్ని కనుగొనాలి. సీజేపీ, ఇండియా కూటమి, విద్యార్థి, యువజన సంఘాలు, పౌర సమాజ సంస్థలు ఒకే ఛత్రం కిందకు రాకపోవచ్చు, రావాల్సిన అవసరం కూడా లేదు. అయితే అవి పరస్పర విరుద్ధ లక్ష్యాలతో పనిచేయకుండా ఉండాలి. తమ శక్తి సామర్థ్యాలను ఎట్టి పరిస్థితులలోను ఒకరు మరొకరికి వ్యతిరేకంగా ఉపయోగించకూడదు. ఈ విషయంలో అందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఉంటారని నమ్మేందుకు ఆస్కారం నిండుగా ఉన్నది. ఇందుకు కారకుడు రాహుల్‌గాంధీ. ఆందోళనలు వేర్వేరుగా లేదా సమాంతరంగా జరగవని, అన్నీ ఒకే ఆందోళనగా జరుగుతాయని ఆయన స్పష్టంగా చెప్పారు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఈ ఉద్యమంలో పాలుపంచుకుంటున్న విభిన్నశక్తులు అన్నిటిలోనూ ఈసారి ఒక మౌలిక మార్పు చోటుచేసుకున్నది. ఇది ఆ శక్తుల పునర్వ్యవస్థీకరణను సుసాధ్యం చేయగలుగుతుంది. ఈ పునర్వ్యవస్థీకరణ సుసాధ్యమవడం పైనే ఈ ఉద్యమ విజయం ఆధారపడి ఉన్నది. తమకు తాముగా సుసంఘటితమైన నిరసనకారుల (గత జూలైలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఉద్యమించినవారు) శక్తి సామర్థ్యాలు ప్రస్తుత ఉద్యమ సాఫల్యతకు చాలా కీలకం. ఈ యువ నిరసనకారులు ఏ సంస్థకూ నిబద్ధమైనవారు కారు. ప్రస్తుత ఉద్యమ నిర్వహణలో పరస్పర విరుద్ధ సంకేతాలు కనిపిస్తే

## నక్సల్ హింస బాధితులకు గౌరవప్రదమైన జీవితం

మొదటిపేజీ తరువాయి

నక్సల్ హింసతో గాయపడిన బాధితులకు పునరావాసం కల్పించి, గౌరవప్రదంగా జీవించేలా చేయడం ప్రభుత్వ బాధ్యతని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అన్నారు. దివ్యాంగులు, హింస బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నక్సల్ హింస కారణంగా దివ్యాంగులైన వారు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు.అక్టోబర్ 5 నుంచి 7 వరకు జగదల్‌పూర్‌లో నిర్వహించిన శిబిరం ద్వారా 3,600 మందికిపైగా దివ్యాంగులకు ప్రయోజనం చేకూరిందని షా వివరించారు. వీరిలో బస్తర్ ప్రాంతానికి చెందినవారే 1,570 మందికిపైగా ఉన్నారని, ఈ సంఖ్య ఆ ప్రాంతం అనుభవించిన బాధను తెలియజేస్తోందన్నారు. ఐదు దశాబ్దాల నక్సల్ హింస పేద ఆదివాసీ కుటుంబాలకు తీవ్ర వేదన మిగిల్చిందని పేర్కొన్నారు.రాజకీయ లక్ష్యాల కోసం ఐఈడీ పేలుళ్లతో అమాయకులను దివ్యాంగులుగా మార్చడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించామని పేర్కొన్న ఆయన.. దాని కారణంగా ప్రజలకు మిగిలిన గాయాలను మాన్పడం కూడా అంతే అవసరమని అన్నారు. బాధితులు తిరిగి తమ కాళ్లపై నిలబడేలా అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు.వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, ఊతకర్రలు, వినికిడి పరికరాలు, స్మార్ట్ చేతికర్రలు, కృత్రిమ అవయవాలు అందించడం ద్వారా దివ్యాంగుల రోజువారీ జీవితాన్ని సులభతరం చేయవచ్చని తెలిపారు. ఈ కృషిలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జైపూర్‌కు చెందిన భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయతా సమితి, భారతీయ జైన్ సంఘటన తదితర సంస్థల భాగస్వామ్యాన్ని అభినందించారు.బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుమ్, నియద్ నెల్లనార్, ముఖ్యమంత్రి సామూహిక బస్సు పథకం వంటి కార్యక్రమాలతో ఆ ప్రాంతంలో కొత్త ఉత్సాహం నెలకొంటోందని షా అన్నారు. ఒకప్పుడు కాల్పులు, పేలుళ్లతో భయానక వాతావరణం నెలకొన్న ప్రాంతంలో ఇప్పుడు వేలాది మంది యువత క్రీడల్లో పాల్గొంటూ తమ సంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని చెప్పారు. బస్తర్ పండుమ్ ద్వారా ఆదివాసీ కళలు, సంస్కృతి పునరుజ్జీవానికి కృషి జరుగుతోందన్నారు.సుమారు 8,526 మంది నక్సలైట్లు లొంగిపోయారని, గతంలో బ్యాంకు ఖాతాలు లేని వారిలో 7,328 మందికి ఖాతాలు తెరిచినట్లు తెలిపారు. పునరావాస చర్యల్లో భాగంగా 455 మందికి ఉద్యోగాలు, 129 మందికి భూములు కేటాయించినట్లు చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4,014 మందికి ఇళ్లు అందాయని, 2,308 మందికిపైగా ఆదివాసీలకు నైపుణ్య శిక్షణ కల్పించినట్లు వివరించారు.ప్రాంత అభివృద్ధిలో భాగంగా 6,763 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, 2,808 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. కొత్తగా 372 రహదారి పనులు ప్రారంభించగా, 670 చిన్న వంతెనల నిర్మాణం కొనసాగుతోందన్నారు. 48,526 మందికి ఆధార్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఏర్పాటు చేసిన 500కుపైగా భద్రతా శిబిరాల్లో 200కుపైగా శిబిరాలను 'షహీద్ వీర్ గుండాధుర్ సేవా డేరా'లుగా మార్చనున్నట్లు అమిత్ షా ప్రకటించారు. గతంలో భద్రతా బలగాలు ప్రజలకు రక్షణ కల్పించిన ఈ శిబిరాల నుంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రజాసేవలు అందిస్తూ అభివృద్ధి చెందిన బస్తర్ నిర్మాణానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.

## సరస్ మేళా.. మార్కెట్ ఏర్పాటుకు అవకాశం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం.. ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని కృష్ణా తీరాన జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. మహిళలకు సంకల్పం ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహిస్తారని ద్రౌపది ముర్ము నిరూపించారన్నారు. ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాది అని చెప్పారు.సరస్ మేళా గురించి మాట్లాడుతూ.. "ఇది కేవలం మేళా కాదు.. 365 రోజులూ మార్కెట్ ఏర్పాటుకు అవకాశం. గ్రామీణ మహిళల ఆదాయం పెంచడం, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం మేళా లక్ష్యం. కొత్త వ్యాపారాలకు అవకాశాలు సృష్టించాలి. నిన్నటి పొదుపు సంఘాలు.. నేటి వ్యాపార సంస్థలు.. రేపటి అంతర్జాతీయ బ్రాండ్లు కావాలి"అని చంద్రబాబు ఆకాంక్షించారు.

## విజయవాడలో జాతీయ సరస్ మేళా.. ప్రారంభించిన రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: విజయవాడలో జాతీయ సరస్ మేళా-2026 కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్రపతి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన సహజ ఉత్పత్తులు, చేనేత వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్‌లను వీక్షించారు. ఉత్పత్తుల ప్రత్యేకతలపై డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఓ స్టాల్‌లో చీర కొనుగోలు చేసి డిజిటల్ చెల్లింపులు చేశారు.

## 'రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు స్కామ్ ఆపాలి'..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రూ.3 వేల కోట్ల విదేశీ బొగ్గు కుంభకోణం ఆపాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. "విదేశీ బొగ్గు దిగుమతి ముసుగులో భారీ స్కామ్‌కు కుట్ర జరుగుతోంది. భోత్రా లాజిస్టిక్స్ అనే అనుమానాస్పద కంపెనీతో ముందే సీఎం చీకటి ఒప్పందం చేసుకున్నారు. కృత్రిమ బొగ్గు కొరత, కరెంటు సంక్షోభం సృష్టించి.. ఆ కంపెనీని రంగంలోకి దించారు. భోత్రా లాజిస్టిక్స్‌తో ప్రభుత్వం, సింగరేణి చేసుకున్న ఒప్పందాలను బయటపెట్టాలి. మొత్తం కుంభకోణంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. ఇటువంటి వ్యవహారాలను అడ్డుకోవాల్సింది పోయి సహకరిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా కలిసి చేస్తున్న కుట్రలను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 'సింగరేణి'ని ప్రైవేటీకరణ చేయబోం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణి సంస్థను దెబ్బతీసే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు ఆక్షేపించారు. ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సింగరేణిని కాపాడింది.. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడారు.
"సింగరేణి సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఈ సంస్థను కేసీఆర్ కుటుంబసభ్యులు జేబు సంస్థగా మార్చుకున్నారు. బీఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికులు ఇబ్బంది పడ్డారు. వారి సంక్షేమం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు. సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రసక్తే లేదు. ప్రైవేటీకరణ చేయబోం.. చేయబోనివ్వం. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపిస్తాం."అని మంత్రి స్పష్టం చేశారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

దేశంలో భౌగోళికంగా అనువైన ప్రాంతంలో ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థల ద్వారా అభివృద్ధి చెందిన నైపుణ్యవంతమైన మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలాలని అన్నారు. హైదరాబాద్ వాతావరణం, బహుభాషా సంస్కృతి, వివిధ ప్రాంతాల ప్రజలను ఆదరించే సంప్రదాయం కూడా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటాయని చెప్పారు. ప్రాచీన కాలం నుంచి హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులను, పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని, మారుతున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను తీసుకురావడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వివరించారు.

### మూడు ప్రాంతాలుగా అభివృద్ధి ప్రణాళిక

హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి కోర్ అర్బన్ రీజియన్ (కోర్), పెరి అర్బన్ రీజియన్ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ (రేర్) విధానాల ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో ఐటీ, మౌలిక సదుపాయాలు, సేవారంగానికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. పెరి అర్బన్ ప్రాంతంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అనుసంధానిస్తూ రేడియల్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే 21 రేడియల్ రోడ్లకు సంబంధించి మంజూరు, రూపకల్పన ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రహదారుల అనుసంధానంతో ఫార్మా, బయోటెక్నాలజీ, విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రూరల్ అగ్రికల్చర్ రీజియన్‌లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక వనరులకు విలువ జోడించే పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

### సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలదే కీలక పాత్ర

మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో సంపద సృష్టికి వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, సేవారంగం కీలకంగా మారాయని ఉప ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో వ్యవసాయ రంగం వాటా సుమారు 16 శాతం ఉండగా, పరిశ్రమలు, సేవారంగం కలిపి ఆర్థిక వ్యవస్థకు ప్రధానంగా దోహదపడుతున్నాయని వివరించారు. సేవారంగం వాటా సుమారు 65 శాతంగా ఉందని, పారిశ్రామిక రంగం కూడా ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.
ఫార్మా, కోర్ ఇండస్ట్రీలు, ఆక్వా, ఎగుమతులు, దిగుమతులు, ఐటీ, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు వంటి విభిన్న రంగాల్లో ఉన్న వ్యాపారవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మరింతగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంపద సృష్టించేవారికి ప్రతి రాష్ట్రం, ప్రతి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు ఎదగడంతోపాటు రాష్ట్రానికి ఉపాధి, పెట్టుబడులు, ఆదాయం పెరగడానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

### పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి, విద్యుత్, నీరు వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు, వ్యాపారం, సినీ పరిశ్రమ, వ్యవసాయం, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందని చెప్పారు.

### అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలి

సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు అందాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామికవేత్తలు తమ అనుభవం, పరిజ్ఞానాన్ని ఇతర వర్గాలతో పంచుకోవాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. సమాఖ్య వంటి సంస్థల ద్వారా ఈ తరహా కార్యక్రమాలకు వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక వర్గం మాత్రమే అభివృద్ధి చెందడం సంపూర్ణ ప్రగతి కాదని, తమతోపాటు మరో పదిమందిని ముందుకు తీసుకెళ్లినప్పుడే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం కూడా వారితో కలిసి పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు స్వాగతం పలికిన భట్టి విక్రమార్క, వ్యాపారాలు విస్తరించుకుంటూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు సహకరించాలని కోరారు.

## సుప్రీం వరకు పాదయాత్రలా.. వెంటనే సమాధానం చెప్పండి: రాహుల్ గాంధీపై కోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలతో కలిసి రాహుల్ సుప్రీంకోర్టు వరకు పాదయాత్రగా వెళ్లి, అక్కడ నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే (ౡబజూతీవఎవ జశీబతీ ఘ్శీతీఎష్ట్ర). దీనిని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. ఆయన వివరణ ఇవ్వాల్సిందేనని ఆదేశించింది. ఇలాంటి చర్యల ద్వారా న్యాయవ్యవస్థను బెదిరించలేరని మందలించింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండును మరింత బలంగా వినిపిస్తూ.. 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' పేరిట సోమవారం ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు (ౡబజూతీవఎవ జశీబతీ) వరకు మార్చ్ చేపట్టారు. వీరికి మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సర్ ప్రక్రియపై ఎన్నికల సంఘం పనితీరును ప్రశ్నిస్తూ సుప్రీంలో పిటిషన్ వేశారు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్రం, ఎన్నికల సంఘానికి న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. అయితే, నోటీసులు ఇవ్వడమంటే.. రాజకీయ నాయకుల ప్రవర్తనను సమర్థించినట్లు కాదని ధర్మాసనం ఈ సందర్భంగా పేర్కొంది.
"రాజకీయ పాదయాత్రలు న్యాయస్థానం వరకు రావడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటివి జరగకూడదు. న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు. ఇవన్నీ కోర్టుపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలే. ఇలాంటి బలహీన చర్యలను ఎవరూ పట్టించుకోరు" అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అలాగే పాదయాత్రకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణలో భాగంగా రాహుల్ గాంధీ (=ఘప్ట్రబశ్రీ +ఘఅఎష్ట్రఱ), ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు నోటీసులు ఇచ్చింది. కోర్టు ప్రాంగణంలో నిరసనలకు సంబంధించిన రికార్డింగ్‌లను భద్రపర్చాలని పోలీసులను ఆదేశించింది.

# అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి,

- అనధికార నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**





బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అనధికార నిర్మాణాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని 17, 18 వార్డులను ఆకస్మికంగా సందర్శించి, ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డులో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, నిర్మాణంలో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. 17వ వార్డులో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి, మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపట్టడం విరుద్ధమని, సదరు నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అవసరమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించి అనధికార నిర్మాణాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనధికార నిర్మాణానికి ఇంటి నంబరు కేటాయించి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయడంలో సంబంధిత దరఖాస్తులు, అనుమతులు, ఇతర మున్సిపల్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపు జరిగినట్లు నిర్ధారణ అయితే అట్టి ఇంటి నంబరు వివరాలను నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ వ్యవస్థ నుంచి తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో అనధికార నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించడం, వాటికి సంబంధించిన వివరాలను మున్సిపల్ రికార్డులలో నమోదు చేయడం వంటి అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళిక అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు క్రమబద్ధమైన పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు నాణ్యమైన రహదారులు, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 86, 87, 88, 89 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాలను సందర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా దావా, అభ్యంతరాల విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. బెల్లంపల్లి ఈఆర్ఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండాలని, అనర్హుల వివరాలు ఉండకూడదని, ఆ దిశగా స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, అసిస్టెంట్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారు లలితా మహా త్రిపుర సుందరిగా దర్శనం

## భద్రకాళీ దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**హనుమకొండ అక్టోబర్ 15(జనసముద్రం)**



చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గురువారం అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి (రాజరాజేశ్వరి)గా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మంత్రాలకు అధిష్ఠాన దేవత అయిన రాజరాజేశ్వరీ రూపంలో అమ్మవారిని అలంకరించడం వెనుక ఆధ్యాత్మిక ప్రాధాన్యతను అర్చకులు వివరించారు. ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్కందమాతా క్రమం, బోధాయన మహర్షి ప్రోక్త నవరాత్రి కల్పం ప్రకారం ధూమ్రమహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం శేషవాహన సేవ నిర్వహించారు. పల్లకీ సేవలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు సమస్త భోగాలు, శేషవాహనంపై దర్శించుకున్న వారికి యోగసిద్ధి కలుగుతాయని ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. గురువారం ఉత్సవాలకు వాగ్దేవి విద్యాసంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి వాణీదేవి, వాహినీదేవి, శ్రీ కళా సారీస్ అండ్ ఫ్యాబ్రిక్స్ అధినేతలు పింగిళి పవన్ రెడ్డి శ్రీలత దంపతులు, పల్లె లక్ష్మణరావుగౌడ్ సువర్ణ దంపతులు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజల అనంతరం వారికి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి మహదాశీర్వచనం అందించి శేషవస్త్రాలు, ప్రసాదాలు బహూకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షించారు. శ్రీ భద్రకాళీ సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించారు. సాయంత్రం జరిగిన హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

దేవాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో ఆలయ ఈ ఓ రామల సునీత ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా డాక్టర్ బి. శివ సుబ్రహ్మణ్యంతో పాటు ధర్మకర్తలుగా కమటం వేణుగోపాల్, కల్లూరి పవన్ కుమార్, కటకం రాములు, కారెంగుల సురేష్ బాబు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, చిదర అంజనీదేవి, మాడిశెట్టి సతీష్, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చందర్ భంగ్, చింతలపణి వాసవి రెడ్డి, మోతుకూరి మయూరి, ఎక్స్‌అఫీషియో సభ్యుడు పార్నంది నర్సింహమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

# దండేపల్లిలో బీపీసీఎల్ ప్లాంట్ నిర్మాణ సన్నాహాలు నిలిపివేయాలి

- డి హెచ్ పి ఎస్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**ఎల్కతుర్తి, అక్టోబర్ 15(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులు చేస్తున్న సన్నాహాలను తక్షణమే నిలిపివేయాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దండేపల్లి శివారులోని సర్వే నంబర్ 439లో ఉన్న 170 ఎకరాల 27 గుంటల ప్రభుత్వ భూమిని 1992లో 299 మంది నిరుపేదలకు పంపిణీ చేశారని అనిల్ కుమార్ తెలిపారు. భూమిలేని పేద కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న భూముల్లో బీపీసీఎల్ ప్లాంట్ నిర్మాణానికి సన్నాహాలు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అభివృద్ధి పేరుతో పేదల జీవనాధారాన్ని దెబ్బతీయరాదని, ఎన్నో ఏళ్లుగా భూములపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల హక్కులను కాపాడాలని కోరారు. సర్వే నంబర్ 439కు సంబంధించిన అసలు భూ రికార్డులను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, 1992లో భూములు పొందిన 299 మంది లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం భూములను సాగు చేస్తున్న వారిని గుర్తించి, అర్హులైన సాగుదారులకు చట్టబద్ధమైన స్వాధీన హక్కులు కల్పించాలని కోరారు. భూముల స్థితిగతులు, లబ్ధిదారుల హక్కులపై సమగ్ర విచారణ జరిపిన తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్లాంట్ నిర్మాణ సన్నాహాలను నిలిపివేసి, భూముల లబ్ధిదారులు, ప్రస్తుత సాగుదారుల హక్కులకు రక్షణ కల్పించాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగే వరకు వారి భూముల పరిరక్షణ కోసం హెచ్ పి ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్వే నంబర్ 439 భూ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు కామెర లక్ష్మణ్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, రేణిగుంట్ల సాంబయ్య, గడ్డం రాజనర్సు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి,

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**



మండల తహసిల్దార్ కార్యాలయాలలోని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తహసిల్దార్, సిబ్బందితో పలు రెవెన్యూ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్.- 2026 లో భాగంగా దావాలు, అభ్యంతరాల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయానికి సంబంధించిన పెండింగ్ సర్టిఫికెట్లు, భూ భారతి ద్వారా అందిన దరఖాస్తులు , జి.ఓ.ఎం.ఎస్.నం.59, భూదాన్ భూములకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత కాల పరిమితిలోగా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ధృవీకరణ పత్రాల కోసం నిరీక్షించకుండా పెండింగ్ సర్టిఫికెట్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు.

అనంతరం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, సూపరింటెండెంట్లు, సంబంధిత సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఫైళ్ల పురోగతిపై విభాగాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఫైలును గడువులోగా పరిష్కరించాలని, కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని తెలిపారు. కార్యాలయ ఫైల్స్, రికార్డులను పక్కాగా నిర్వహించాలని, రికార్డుల భద్రత, నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి విభాగం సమర్థవంతంగా పని చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లికి భరోసా కల్యాణలక్ష్మి

- ఐదు మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.71.92 లక్షల చెక్కుల పంపిణీ
- అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15.దేవరకొండ. జిల్లా. నల్గొండ**





దేవరకొండ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు. దేవరకొండ, డిండి, నేరేడుగొమ్ము, చందంపేట, కొండమల్లేపల్లి మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.71,92,000 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ఆడబిడ్డల వివాహాల కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా కుటుంబాలకు కొంత ఆర్థిక ఊరట లభిస్తుందని పేర్కొన్నారు

లిఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థిక భరోసా

కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాలు నాయక్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడంలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు

లిప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్కు నాయక్, నెర్మటి సతీష్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, దొండేటి మల్లారెడ్డి, మావిల్ల లక్ష్మినారాయణ, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల బధ్యా నాయక్, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్, రామావత్ లాలునాయక్, కొప్పుల సురేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో బీజేపీ నాయకులకు ఘన సన్మానం

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



బీజేపీ పార్టీలో వివిధ బాధ్యతలు చేపట్టిన నాయకులను బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ తలకొండపల్లి మండల అధ్యక్షులు నీలకంఠ పాండు, నాగర్ కర్నూలు జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు పెరుమాళ్ల రాజు, బిజెవైయం నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్.లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

పార్టీ కోసం కృషి చేస్తూ వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ, బిజెవైయం నాయకులు నర్సింహా,నాయిని కుమార్, ఈసారి బాలకృష్ణ, శ్రీను, పుట్ట రాము, ఈసారి ప్రవీణ్, వెంకటేష్, అనుపటి పాండు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్.

**కరకగూడెం, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 15.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కరకగూడెం మండలంలో పర్యటించి కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, మెడికల్ ఆఫీసర్ రవితేజ అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై సిబ్బంది పొంతనలేని సమాధానాలు ఇవ్వడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ గైర్హాజరుపై సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాధానాలు అందించిన ఇద్దరు అవుట్‌సోర్సింగ్ జీఎన్ఎంలను విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం వైద్యులు, సిబ్బంది ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి హాజరై తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, రోగులకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కాంతయ్య సంబంధిత వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్, డెలివరీ సకాలంలో పూర్తి చేయాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**



జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు సి.ఎం.ఆర్, డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వేణుగోపాల్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బియ్యం డెలివరీలలో వెనుకబడిన మిల్లులు తమ పని తీరును మెరుగుపరుచుకొని, బియ్యం అప్పగింతలను వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని మిల్లులు నిర్దేశిత లక్ష్యాల సాధనలో జాప్యం చేస్తున్నాయని, పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ బియ్యం డెలివరీలను తక్షణమే వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సిఎంఆర్ బియ్యం లక్ష్యాల సాధనలో ఆలస్యం జరగకుండా మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.

**కరకగూడెం, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 15.**

జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం కరకగూడెం మండలంలో పర్యటనలో భాగంగా బట్టుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

భట్టుపల్లి రెవెన్యూ పరిధిలో సుమారు 1,160 ఎకరాల విస్తీర్ణంలో చేపడుతున్న భూ రీ సర్వే పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక డీజీపీఎస్, జీఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాల సహాయంతో భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తిస్తూ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. సర్వే నంబర్ల వారీగా భూముల హద్దులను పరిశీలిస్తూ, అటవీ భూములు, రైతుల పట్టా భూముల మధ్య ఉన్న సరిహద్దు రాళ్లను గుర్తించి, వాటి వివరాలను సాంకేతిక పరికరాల



ద్వారా నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి పట్టా పుస్తకాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న కొలతలను రెవెన్యూ రికార్డులు, పట్టా వివరాలతో సరిపోల్చి భూముల హక్కులు, సరిహద్దులను నిర్ధారించాలని అధికారులకు సూచించారు. కొండ ప్రాంతాలు, దట్టమైన చెట్ల కారణంగా కొన్ని చోట్ల శాటిలైట్ సిగ్నల్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ సరిహద్దు బిందువులను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భూ రీ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతుల భూముల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా రెవెన్యూ రికార్డులు, పట్టా వివరాలు, క్షేత్రస్థాయి కొలతలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం భూముల సరిహద్దులను నిర్ధారించాలని స్పష్టం చేశారు. అటవీ భూములు, పట్టా భూముల మధ్య సరిహద్దుల నిర్ధారణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సర్వే సందర్భంగా రైతులకు ఎదురయ్యే సందేహాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ, సర్వే, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భూముల హద్దులపై స్పష్టత తీసుకువచ్చి భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వట్టం కాంతయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, సర్వేయర్, భట్టు పల్లి సర్పంచ్ తోలెం రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

**•ఎల్కతుర్తి మండల అధ్యక్షుడిగా గడ్డం సంజీవ్ కుమార్**

**ఎల్కతుర్తి అక్టోబర్ 15 (జనసముద్రం)**

భారత రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడితో సమానమని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఎల్కతుర్తిలో నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కులం, మతం, ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం





చేయాలంటే రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకుని, ప్రజల్లో రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామికవాదులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక ఎల్కతుర్తి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా న్యాయవాది గడ్డం సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి పృథ్వీరాజ్, కోఆర్డినేటర్‌గా సాతూరి రాజమౌళి ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా అంబాల స్వామి, జూపాక శీను, నిమ్మల మనోహర్, ఆరెపల్లి రాజయ్య, పాటి భగవాన్ గౌడ్, కార్యదర్శిగా బొంకురి కార్తీక్ ఎన్నికయ్యారు. సభ్యులుగా పెండ్యాల సుదర్శన్, మేకల రవీందర్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు నాయకులు అభినందనలు తెలిపి, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల ప్రచారం, ప్రజల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సాతూరి చంద్రమౌళి, చదిరం నాగేశ్వర్, సాతూరి ప్రసాద్, మారపాక అనిల్ కుమార్, కట్కూరి రాజేందర్, జూపాక జడ్సన్, బొంకురి రవీందర్, రేణికుంట్ల సాంబయ్య, మంకయ్య, అడ్డూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భూ భారతి పోర్టల్‌లోని పాస్‌బుక్ డేటా సవరణ సేవపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.





రాములు, మాట్లాడుతూ పోర్టల్‌లో పాస్‌బుక్ డేటా సవరణకు సంబంధించిన విధివిధానాలు, దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, జీ.ఓ. నంబర్ 59, 76 లకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన క్షేత్రస్థాయి విచారణలు, పరిశీలనలు పూర్తి చేసి, సంబంధిత రికార్డులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు, దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హమైన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బి సూపరింటెండెంట్, డి సూపరింటెండెంట్, ఎఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవత్‌పల్లి వాగులో చెక్‌డ్యాం నిర్మించాలి అధికారులకు సర్పంచ్ విజ్ఞప్తి

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 15**

దేవత్ పల్లి గ్రామంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ సర్పంచ్ అన్నారు. గ్రామంలో రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గౌరవ పీడీ శేఖర్‌రెడ్డికి గ్రామంలో నీటి లభ్యత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎదురయ్యే నీటి కొరత ముప్పు గురించి వివరించినట్లు తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకునేందుకు పారం పౌండ్లు ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని సూచించారు.



**వాగులో చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టాలి**

గ్రామ పరిధిలోని వాగులో చెక్‌డ్యాం నిర్మాణం చేపడితే వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెరుగుదలకు అవకాశం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు వ్యవసాయ అవసరాల కోసం నీటి లభ్యత మెరుగుపడటంతో పాటు గ్రామ ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గ్రామంలోని నీటి వనరులను సంరక్షించడం వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించడం లక్ష్యంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ గ్రామ కార్యదర్శి నారోజు గౌతమి రాఘవాచారితో కలిసి గౌరవ పీడీ శేఖర్‌రెడ్డికి వాగులో చెక్‌డ్యాం నిర్మాణం కోసం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

గ్రామాభి వృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని సర్పంచ్ ఏసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎల్కతుర్తి మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేశ

**•బీఆర్ఎస్ బలోపేతానికి ఐక్యంగా పనిచేయాలి: కేటీఆర్**

**ఎల్కతుర్తి అక్టోబర్ 15(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్ గురువారం కరీంనగర్‌లోని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పరిస్థితులు, స్థానిక సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన



చర్యలపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడినట్లు సమాచారం. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ హామీల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని చర్చించినట్లు తెలిసింది.

## సాయిసన్నిధిలో లలితా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు






**108 కలశాలతో సాయినాథునికి చక్కెర అభిషేకం.. కరాటే కళ్యాణి హరికథా గానం**

**చింతపల్లి, అక్టోబర్ 15 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిసన్నిధి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం సాయినాథునికి మధ్యాహ్న హారతి ఇచ్చి, 108 కలశాలతో చక్కెరను ఉపయోగించి విశేష అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ప్రముఖ సినీనటి, హరికథా చూడామణి, శ్రీ ఆదిపట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కరాటే కళ్యాణి శ్రీ వల్లి కళ్యాణం హరికథా గానం చేశారు. తన హరికథా గానం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. భక్తులు హరికథను ఆసక్తిగా ఆలకించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హరికథా కార్యక్రమాలతో శ్రీ సాయిసన్నిధి భక్తులతో సందడిగా మారింది.

## వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం





**రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి.. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి**

**చింతపల్లి, అక్టోబర్ 15 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచించారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు సాగు ఖర్చులు, పంట నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల వేరుశనగ, మినుములు, పెసర, జొన్న వంటి ఆరుతడి పంటల సాగును పరిశీలించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**సాగులో అధికారుల సూచనలు పాటించాల**

దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధి, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణలో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంతో పాటు అవసరమైన సాంకేతిక సలహాలు అందించేందుకు అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ హరినాయక్, మాజీ ఎంపీపీ కొండూరి పవన్ కుమార్, మాజీ సర్పంచ్ లు ముచ్చర్ల గిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, లింగంపల్లి వెంకటయ్య, దాసరి శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిండి ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతులకు పరిహారం చెక్కుల పంపిణీ

**చింతపల్లి, అక్టోబర్ 15(జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

డిండి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసిత రైతులకు చింతపల్లి మండల కేంద్రంలో పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా భూసేకరణ అధికారి (ఎల్ఏఓ) వనజ రాణి, డీటీ మాదర్ హుస్సేన్, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించే ప్రక్రియలో భాగంగా అధికారులు చెక్కులు పంపిణీ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించడంలో భాగంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో



సంబంధిత శాఖల అధికారులు పాల్గొని రైతులకు పరిహారం అందజేశారు

## శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ వారు

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 15/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల మండలం గుండుగోలనుకుంట గ్రామంలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ కండిగలమ్మ అమ్మవారి శరన్నవరాత్రులు మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన గురువారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి వారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే కుంకుమ పూజలలో పాల్గొనడానికి భక్తులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, అందరూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన ధర్మకర్త చిలుకూరి ధర్మారావు తెలిపారు.

# తూముల లక్ష్మణ హత్య కేసులో భార్యాభర్తలు అరెస్ట్

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 15/భీమడోలు**

భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన తూముల లక్ష్మణ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఉన్న భార్యాభర్తలు మామిడి గౌరీ శంకర్ (31), మామిడి లక్ష్మీదుర్గ (28) లను బుధవారం భీమడోలు సీఐ పి.కృష్ణ అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి ఒప్పో స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో సీఐ పి.కృష్ణ, ఎస్ఐ మదీనా భాషా బృందం దర్యాప్తు చేపట్టింది. విజయనగరం జిల్లా రామభద్రపురం



గ్రామానికి చెందిన తూముల లక్ష్మణ (37) కు అదే గ్రామానికి చెందిన మామిడి లక్ష్మీదుర్గతో వివాహేతర సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. దీంతో ఆమె భర్త గౌరీ శంకర్, ఆమె సోదరుడు వఠ్రి నరసింహంతో కలిసి లక్ష్మణను హత్య చేయాలని కుట్ర పన్నారు. సుపారీ కోసం వివిధ బ్యాంకు ఖాతాలకు రూ.1,79,000 బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. పథకం ప్రకారం సెప్టెంబర్ 19 రాత్రి లక్ష్మణను ఫోన్ చేసి పోలసానిపల్లి గ్రామానికి రప్పించి దాలమ్మ-దాలప్ప చెరువు వద్ద మద్యం తాగించి ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని పంగిడిగూడెం బ్రిడ్జి సమీపంలోని పోలవరం కాలువలో పడేశారు. సెప్టెంబర్ 21న పెదవేగి సమీపంలో మృతదేహం లభ్యం కావడంతో కేసు నమోదు చేసి భీమడోలుకు బదిలీ చేశారు. ఈ కేసులో వఠ్రి నరసింహను అక్టోబర్ 8న, ద్వారపురెడ్డి గణేష్, బొద్దాని సురేష్ కుమార్ లను, ఒక జువైనల్ ను అదుపులోకి తీసుకున్నారు. తాజాగా ప్రధాన సూత్రధారులైన భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. నిందితులను అరెస్ట్ చేసిన సీఐ పి.కృష్ణ, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గాల్లా సుబ్బరామయ్య జ్ఞాపకార్థం భారీ అన్నదానం

**రైల్వే కోడూరు జనసముద్రంన్యూస్ అక్టోబర్ 15**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లె మండలం ప్రపంచ ప్రసిద్ధి చెందిన బైరైటీస్( ముగ్గురాయి గనులు ఉన్న మంగంపేట ఆర్.ఆర్.4, బలిజ పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గల్లా సుబ్బరామయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు మరియు కుమారుడు కోడళ్ళు మనవళ్ళు




మనవరాల్లు ఓబులవారిపల్లె మండలంలోని పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశినగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్యా అన్నదాన ఆశ్రమం నందు ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చారు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ కీర్తిశేషులు గల్లా సుబ్బరామయ్య వారికి ప్రత్యేక నివాళులు తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికా రంగానికి ప్రత్యేకంగా తెలిపారు.

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు మరియు పెళ్లిరోజులకు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెనని తెలిపారు 9703105755,9030068619,8501005384,9440883354.

# నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికకు అక్టోబర్ 16న నోటిఫికేషన్ జారీ

- అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు
- ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ
- జేసి, మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసి మొగిలి వెంకటేశ్వర్లు

**నెల్లూరు, అక్టోబర్ 15: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికకు సంబంధించి రిటర్నింగ్ అధికారి, జేసి మొగిలి వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఈ నెల 16న నోటీసు విడుదల చేస్తామని గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నోటీసు ప్రకారం నామినేషన్ పత్రాలను 2026 అక్టోబర్ 16 నుంచి 18వ తేదీ వరకు సమర్పించవచ్చునన్నారు. నామినేషన్ పత్రాల నమూనాలను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పని దినాల్లో ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల వరకు, సాయంత్రం 4.00 గంటల నుంచి 5.00 గంటల వరకు పొందవచ్చు. నామినేషన్ పత్రాలను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి లేదా ఆయన అనివార్య కారణాల వల్ల అందుబాటులో లేని పక్షంలో సహాయ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తామన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన అక్టోబర్ 19వ తేదీ ఉదయం 11.00 గంటలకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నిర్వహించబడుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 21వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు గడువు ఉంటుంది. ఎన్నికకు పోటీ ఉన్న పక్షంలో, అక్టోబర్ 28వ తేదీన ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుంది. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా నామినేషన్ పత్రాలను సమర్పించి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నిబంధనలను పాటించాలని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ మోహిని దేవి అలంకారంలో ఒంటిమిట్ట వాసవి మాత

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**

ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో 5వ రోజు గురువారం “తోట ఉత్సవం “లోవాసవి మాత” శ్రీమోహిని దేవి” అలంకారంలో వన విహారం చేస్తూ దర్శనమిస్తున్నది. అమ్మవారికి పట్టుచీర పూలతో శోభాయ మానంగా అలంకరించారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వనవిహారంలో అమ్మవారు భక్తులకు అభయ ప్రదానం చేశారు. అమ్మవారిని



దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంకాయ కర్పూరం అమ్మవారికి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం, దశ హారతులతో మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

# పండుగ వేళ అందుబాటు ధరల్లో నాణ్యమైన బంతిపూల విక్రయం



**ఎల్కతుర్తి అక్టోబర్ 15 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో బంతిపూల సాగుతో రైతు కరుణాకర్ నాణ్యమైన పూలను పండిస్తూ పూల వ్యాపారంలో రాణిస్తున్నారు. దసరా, దీపావళి పండుగల సందర్భంగా ప్రజలకు అందుబాటు ధరల్లో తాజా బంతిపూలను విక్రయిస్తూ తనవంతు సేవ అందిస్తున్నారు. పండుగ వేళల్లో పూజలకు అవసరమైన పూలను నాణ్యతతో పాటు తక్కువ ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ స్థానికంగా పండించిన పూలను కొనుగోలు చేసి పూజల్లో వినియోగించుకోవాలని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి దైవానుగ్రహానికి పాత్రులు కావాలని రైతు కరుణాకర్ కోరారు.

# కొండలమ్మ మహా అన్నసమారాధన విరాళాలకు ఆహ్వానం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

మండలం వేమవరం గ్రామంలో వెంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఈ నెల 18వ తేదీన జరుగు మహా అన్నసమారాధనకు ధన, వస్తువుల రూపేణా విరాళాలను ఆహ్వానిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు కోరారు. గురువారం మహా అన్నసమారాధన నిమిత్తం హైదరాబాద్





వాస్తవ్యులు వేణుగోపాలాచార్యులు 250 కేజీలు, మరొక భక్తుడు 100 బియ్యం విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు. వారిని చైర్మన్ మోహన్, ఈఓ కొండలరావు సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ మహా అన్నసమారాధనకు ధన, వస్తువుల రూపేణా విరాళాలను సమర్పించే దాతలు తప్పనిసరిగా రశీదు తీసుకోవలసిందిగా కోరారు.

# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా నవ రాత్ర మహోత్సవాల్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం శ్రీ బాల రాజరాజేశ్వరి నత్యాలయం వారిచే కూచిపూడి నత్య ప్రదర్శన, మచిలీపట్నం సాంస్కృతిక విభాగం వారిచే శ్రీకష్ణ రాయబారం నుండి పడక సీను, జై శ్రీ నాట్యమండలి గుడివాడ వారిచే హాస్య భరిత సన్నివేశాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మహిళల కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. కళాకారులకు ఆలయ చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల చేతుల మీదుగా ధవ పత్రాలను అందించి సన్మానించారు.





# శ్రీ కొండలమ్మకు సామూహిక కుంకుమార్చనలు, హోమాలు...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో అమ్మవారికి శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవముల్లో భాగంగా గురువారం విశేషాభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు(మోహన్), టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు దంపతులు, ఈఓ ఆకుల కొండలరావు దంపతులు, ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఎక్స్-- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మచే శ్రీ అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. సహస్ర నామ కుంకుమార్చన, శ్రీ గాయత్రీ మూల మంత్రహవనములను చేపట్టారు. అనంతరం భక్తులు అందరికి దేవస్థానము సిబ్బంది ప్రసాదములు అందజేశారు. మహిళా భక్తులు అమ్మవారికి సారెను సమర్పించారు.

# సర్పంచుల రిజర్వేషన్ల విడుదల...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

స్థానిక ఎన్నికల్లో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని సర్పంచి సీట్లకు సంబంధించి రిజర్వేషన్ల పరంగా ఏపి పంచాయితీలకు విడుదలయ్యాయో ఉన్నతాధికారులు గురువారం తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో 22 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అంగలూరు -- అన్ రిజర్వ్డ్ మహిళ, చంద్రాల -- అన్ రిజర్వ్డ్, చినగొన్నూరు -- అన్ రిజర్వ్డ్, చిత్రం -- అన్ రిజర్వ్డ్ మహిళ, డోకిపర్రు -- అన్ రిజర్వ్డ్, గాదేపూడి -- ఎస్సీ, గుడ్లవల్లేరు -- ఎస్టీ మహిళ, కట్టవానిచెరువు -- బీసీ, కౌతవరం -- ఎస్సీ మహిళ, కూచికాయలపూడి -- ఎస్సీ మహిళ, కూరాడ -- బీసీ మహిళ, మామిడికోళ్ల -- ఎస్సీ, పెంజెంద్ర -- అన్ రిజర్వ్డ్ మహిళ, పోలిమెట్ల -- ఎస్సీ మహిళ,




పురిటిపాడు -- అన్ రిజర్వ్డ్ మహిళ, శేరీ కల్వపూడి -- ఎస్సీ, శేరీ దగ్గుమిల్లి -- అన్ రిజర్వ్డ్, ఉలవలపూడి -- బీసీ మహిళ, వడ్లమన్నాడు -- అన్ రిజర్వ్డ్, వేమవరం -- బీసీ, వెణుతురుమిల్లి -- అన్ రిజర్వ్డ్, విన్నకోట -- అన్ రిజర్వ్డ్ మహిళ కింద రిజర్వేషన్ల కింద ఆయా గ్రామాల్లో సర్పంచుల అభ్యర్థులు పోటీ చేయవలసి ఉంటుందని అధికారులు చెప్పారు.

# కనులపండువగా దసరా ఉత్సవాలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా గురువారం కొనసాగాయి. సకల ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాక్షేత్రంలో ప్రతిరోజూ ఉత్సవమూర్తులకు అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, వాహన సేవలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మహిళా భక్తులకు ప్రత్యేకంగా కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ



పర్యవేక్షణలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని సందర్శించే మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, గాజులను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ప్రతిరోజూ అందిస్తున్నారు.

# ::వైభవోపేతంగా అమ్మవారికి ఊంజల సేవ...





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.15.**

దసరా నవరాత్రులను పురస్కరించుకుని భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో అమ్మవారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించి పల్లకీ సేవను నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు.

**పినపాక, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 15.**

గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా కట్టుదిట్టం చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి గుడుంబా తయారీకి పాల్పడిన వ్యక్తికి పినపాక తహసీల్దార్ రూ.25 వేల జరిమానా విధించారు. పినపాక మండలం దుగినేపల్లికి చెందిన మాలోత్ ముద్దుకృష్ణ గతంలో గుడుంబా తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడటంతో కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ గుడుంబా తయారు చేస్తుండగా అధికారులు పట్టుకున్నారు. దీంతో మరోసారి కేసు



నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం ఆయనకు రూ.25 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారీ, విక్రయాలకు స్వస్తి పలకాలని సూచించారు.

# కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి





దేవీపట్నం: మండలం ఇందుకూరుపేటలో తెలుగుదేశం కార్యాలయంలో గురువారం కూటమి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. రంపచోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు కూడుపూడి సత్తిబాబు నేతృత్వంలో, మండల అధ్యక్షుడు గొల్ల చంటిబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. సత్తిబాబు మాట్లాడుతూ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో అధిష్టానం నిర్ణయం మేరకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థులనుగెలిపించాలని, నాయకులుసమన్వయంతో పని చేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్, కోసూరి కాశీ విశ్వనాథ్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఈకబుల్లి కొండలదొర, జనసేన ఇంచార్జ్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్ల చంటిబాబు, చారపు వెంకటరాయుడు, కారం రామన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోట మైసమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



## ఎమ్మెల్యే రాందాస్ నాయక్

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలోని శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానంలో జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా జాతర పోస్టర్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కె. వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే ఉత్సవ పత్రికలను విడుదల చేశారు. జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న తాగునీరు, క్యూలైన్లు, రవాణా, భద్రతా సౌకర్యాలను నిర్వాహకులు వివరించారు. నవరాత్రుల్లో అమ్మవారికి రోజూ ప్రత్యేక అలంకారాలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఉత్సవాలు వైభవంగా జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ముందడుగు వేయండి!



ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరుడు గుడిపూడి తిరుమలరావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన పట్టభద్రులు గడువులోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని తన హక్కును వినియోగించుకోవాలని తిరుమలరావు పిలుపునిచ్చారు.

# క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



నడిగూడెం: దసరా సందర్భంగా ఆర్ స్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడిగూడెంలో తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు.

గురువారం టోర్నమెంట్‌ను కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రేపాల రాకేష్, ఎస్సై తేజస్విని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని, వారిని ప్రోత్సహించేందుకే టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత టోర్నమెంట్లలో పాల్గొని ప్రతిభ చాటుకోవాలని, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణిస్తేనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని సూచించారు. నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీకి కృషి చేస్తామని మార్కెట్ చైర్మన్ హామీ ఇచ్చారు. దాతలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, మాజీ సర్పంచ్ నూనె నాగన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, నాయకులు పల్లపు శ్రీనివాస్, నిర్వాహకులు సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూలతో పేర్చిన బతుకమ్మ లు ఆటపాటలతో మహిళల సందడి

## కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్





కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరిలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు మరి తెలంగాణసంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కోటగిరి మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగనుపురస్కరించుకుని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పండుగలలో పాల్గొన్న కోటగిరి గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ ఆటపాటలతో పాటలు పాడుతూ సంప్రదాయ బద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు. పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయంగా తిరుగుతూ ఆడిన ఆటలు, ఆలపించిన జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పత నాన్ని చాటి చెప్పారు ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్, మండలంలోని సర్పంచ్ బర్ల మధుకర్ గ్రామస్తులు, మహిళలు పాలుగోన్నారు.

# కొత్త గోల్ తండా గ్రామంలో ఘనంగా దుర్గమ్మ తల్లి కుంకుమ పూజ





అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గమ్మ తల్లికి కుంకుమ సమర్పించి తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ బోడానంద, ఉప సర్పంచ్, తేజావత్ జ్యోతి లచ్చు, శ్రీ ధర్మశాస్త్ర యూత్ సభ్యులు, వార్డు మెంబర్లు, యువకులు, భక్తిపారవశ్యంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# బోధన్ ఆర్ టి సి ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు

బోధన్ పట్టణంలోని ఆర్ టి సి ఉద్యోగుల ఆధ్వర్యమంలో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు బోధన్ డిపో సెక్రెట్రి సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో డిపో లో ఉద్యోగాలు చేసే మహిళా ఉద్యోగులు అందరు ఉత్సాహముతో పాల్గొని బతుకమ్మ పాటలపైన తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు చేసి అలరించినరుఈ కార్యక్రమంలో బోధన్ డిమ్ విశ్వానాత్, డిపో సి ఐ మరియు ఏ డి సి లు పాల్గొన్నారు

# శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా శ్రీ కుంకుళ్లమ్మ

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 15/ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదవ రోజున అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# అమరావతి పార్టీ మాచర్ల మండల అధ్యక్షుడిగా తామోష్ నియామకం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 15;**



అమరావతి పార్టీ మాచర్ల మండలం అధ్యక్షులుగా ఉప్పుతోళ్ళ తామోష్ ని నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా తామోష్ తన నియామకం పట్ల కృషి చేసిన శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ లలితా దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్. 15.**



దసరా నవరాత్రుల్లో భాగంగా వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి శ్రీ లలితా దేవిగా గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పండ్లు, టెంకాయలను సమర్పించి మొక్కుబడులను తీర్చుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# అనంతపురం గంగమ్మ తల్లి కి పట్టు వస్త్రాలు సమర్పించిన మండిపల్లి హరితమ్మ





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**

లక్కిరెడ్డిపల్లె అనంతపురం గంగమ్మ కు పట్టుచీర సమర్పించిన హరితమ్మ ఈ సంవత్సరం నుండి మొదటిసారిగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా... ఉత్సవాలకు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండిపల్లి హరితమ్మ. ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి జాతర మార్చి నెలలో నిర్వహిస్తారని, అలాగే ప్రస్తుతం గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొదటిసారిగా శరన్నవరాత్రులు కు ప్రతిరోజు గంగమ్మ తల్లి ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తూ కన్నుల పండుగగా ఉందని ఆమె పేర్కొన్నారు ప్రతిరోజు కూడా ఇక్కడ నిత్య అన్నదానం చేయడం నిర్వాహకులను అభినందించాల్సిన విషయమని ఆమె తెలిపారు ఇక్కడ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా అమ్మవారిని దర్శించుకోవడం ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందాలని సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను చూపరులను,ఆనందపరుశున్నాయి ఆమె తెలియజేశారు ..రాయచోటి నియోజకవర్గం లోని వర్షాలు బాగా కురిసి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరినీ గంగమ్మ చల్లగా చూడాలని శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని హరితమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ , వారి కుటుంబ సభ్యులు, గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, టీచర్ రామచంద్ర, పూజారి రెడ్డిశేఖర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గంగమ్మ తల్లి భక్తాదులు,తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల పోటీ పై ఆశావహు లతో చర్చిస్తున్న యనమల మదన్మోహన్, షఫీ నాయక్





**క్కిరెడ్డిపల్లి జనస ముద్రం న్యూస్ అక్టోబర్ 15**

రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకులి

లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలతో స్థానిక సంస్థల కోసం పోటీపై ఆసక్తి ఉన్న ఆ సేవకులతో ఎన్నికల గురించి చర్చిస్తున్న మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్,మార్కెట్ యార్డ్ చెర్మెన్ షఫీ నాయక్

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంపబత్తిన రెడ్డెయ్య, మండ్ల రామాంజనేయులు,వెంకటరమరాజు,కోణంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ, పాలెం గంగయ్య, బీజేపీ కృష్ణ,పిల్డ్ అసిస్టెంట్ అనిల్,బోనాల దాన,లక్కిరెడ్డి పల్లి ఓబులేష్,రమణ, మల్లి భాస్కర్ రెడ్డి, జానకి ఆంజనేయులు, రాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లలిత త్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 15/ద్వారకాతిరుమల**



ద్వారకాతిరుమల క్షేత్రంలో కొలువైఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం అమ్మవారు లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ విశేష అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఈవీఎం గోదాం తనిఖీ





**నెల్లూరు, అక్టోబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని ఆర్డీవోచ కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోదాంను గురువారం ఉదయం తనిఖీ చేశారు. రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ఈవీఎం నోడల్ అధికారి ఎస్. ఆంజనేయులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి ఈ తనిఖీలో పాల్గొన్నారు. ఈవీఎం గోదాం నెలవారీ తనిఖీలో భాగంగా గోడౌన్లకు వేసిన సీలు, సీసీ కెమెరాల పనితీరు మొదలైన భద్రతా పరమైన చర్యలను పరిశీలించారు. ఈవిఎం గోడౌన్ వద్ద ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, ఆర్డిఓ అనూష తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల సరుకుల నియంత్రణ గురించి అధికారులతో సమీక్ష





**నెల్లూరు, అక్టోబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.**

సంయుక్త కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. వారి అధ్యక్షతన జిల్లా కలెక్టరు వారి కార్యాలయ ప్రాంగణం లోని తిక్కన ప్రాంగణం నందు నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ గురించి బియ్యం మరియు పప్పుల మిల్లుల, నూనె మిల్లులు యజమానులు, నిత్యావసర వస్తువుల హోల్ సేల్ వర్తకులు, ఎర్రగడ్డలు, నూనెల హోల్ సేల్ వర్తకులు మరియు తూనికలు కొలతలు అధికారులు, ఫుడ్ సేఫ్టీ ఆధికారులు, మార్కెటింగ్ అధికారుల తో సమావేశము ఏర్పాటు చేయటమైనది. సదరు సమావేశం నందు నిత్యావసర వస్తువుల ధరల పెరగకుండా నియంత్రించటము తో పాటుగా జిల్లా లోని పెద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులకు సంయుక్త కలెక్టరు వారు సూచనలు అందజేశారు. అధిక ధరలకు విక్రయించటము లేదా బ్లాక్ మార్కెట్ కు పాల్పడటము లాంటి చర్యలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రస్తుతము రైతు బజార్ల యందు విక్రయిస్తున్న బియ్యం ధరలు, స్టాకు తదితర విషయముల గురించి మార్కెటింగ్ అదికారులతో సమీక్షించారు. జిల్లా లో ప్లాస్టిక్ కవర్ల నిషేధము, తో పాటుగా కూరగాయలు ధరలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. రైతు బజార్ల యందు బియ్యం తో పాటు గా ఎర్రగడ్డలు, కందిపప్పు, కూడా తక్కువ ధరకు అందించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అదికారులకు సూచించారు.

విజయదశమి పండుగ రానున్నందున పేద, మధ్యతరగతి వారికి నిత్యావసర వస్తువుల ధరల అందుబాటులో ఉండేలా పౌర సరఫరాల అధికారులు, తూనికల కొలతల అధికారులు, మార్కెటింగ్ అధికారులు ప్రతినిత్యం తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

పై కార్యక్రమము లో జిల్లా జాయింటు కలెక్టరు మొగిలి వెంకటేశ్వర్లు , జిల్లా పౌర సరఫరాల అధికారి ఇంద్ల పుల్లయ్య , సహాయ పౌర సరఫరాల అధికారి చల్లా లక్ష్మి నారాయణ రెడ్డి , మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారిని పి.అనితా కుమారి, తూనికలు కొలతల శాఖ జిల్లా అదికారులు టి.రాంబాబు , ఫుడ్ సేఫ్టీ అధికారి వేంకటేశ్వర రావు ,రైతు బజారు ఎస్టేటు అధికారులు పలువురు అధికారులు మరియు జిల్లా లోని బియ్యం మరియు పప్పుల మిల్లుల, నూనె మిల్లులు యజమానులు, నిత్యావసర వస్తువుల హోల్ సేల్ వర్తకులు, ఎర్రగడ్డలు, నూనెల హోల్ సేల్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల నేపథ్యంలో ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## మాచర్లలో స్ట్రాంగ్ రూమ్లు, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సంజన శ్రీ హర్ష





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 15.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంజన శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద 24 గంటల పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ఎలక్షన్ కమీషన్ నిబంధనలను లెక్కచేయని ప్రభుత్వఅధికారులు.

## బుధవారం మధ్యాహ్నం ఎన్నికలకోడ్ అమల్లోకి వస్తుంది అని తెలిసి కూడా ఫ్లెక్సీ లు తొలగించని ప్రభుత్వఅధికారులు.

**నెల్లూరు, అక్టోబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా,గూడూరు మండలం, పారిచర్ల రాజుపాలెం లో మూడు ఫ్లెక్సీ లను ఎలక్షన్ కమీషన్ నిబంధనలు తుంగలో తొక్కి, కనీసం పట్టించుకోని పంచాయతీ, రెవిన్యూ అధికారులు. ఎన్నికలు కోడ్ వస్తే, పూర్తి అధికారులు ప్రతిమండలం లోని పంచాయతీ కీఅధికారం, ఎంపీడీఓ లేదా పంచాయతీ కార్యదర్శి కి ఉంటుంది. అదేవిధంగా పట్టణములు మున్సిపల్ కమిషనర్లకు, కార్పొరేషన్ సిబ్బందికి, పూర్తి అధికారం ఉంటుంది.ఎవరు కూడా ఆ గ్రామం లోని వారికి సమాచారం ఇచ్చిన పాపానపోలేదు. జిల్లాలోని ప్రధానమైన పట్టణాల్లో కూడా ఎవరు కూడా మున్సిపాలిటీ దృష్టికి తీసుకొని వెళ్లలేదు. నెల్లూరు పట్టణంలోనూ, మిగతా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని రాజకీయ నాయకుల విగ్రహాలకు మూసుకు కూడా కట్టలేదు. చట్టరీత్యా నేరం. ఎన్నికలు కోడ్ అమలులో వున్నా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నెల్లూరు పట్టణంలోనూ, హాలో మండలాల్లోనూ వైసీపీ నాయకుడు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఫ్లెక్సీలు, టిడిపి, జనసేన ఫ్లెక్సీలు ఇంకా దర్శనం ఇస్తున్నాయి. దారిన వెళ్లే వారికి కచ్చితంగా కనబడుతాయి. కానీ పంచాయతీ, అధికారులకు కనబడటం లేదా? గూడూరు మండలం ఎన్నికలు అధికారి, ఎన్నికలు కోడ్ అమల్లోకి వచ్చినా ఇంకా ఫ్లెక్సీ లు తొలగొంచని అధికారులపై చర్యలు తీసుకోవాలి. అని పారిచర్ల రాజుపాలెం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# వెస్టీజ్ కంపెనీ వారి అగ్రి ప్రొడక్ట్స్ వాడిన మిరప పొలం పరిశీలన







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం, అక్టోబర్ 15;**

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన రైతు ప్రముఖ అంతర్జాతీయ మార్కెటింగ్ దిగ్గజం వెస్టీజ్ కంపెనీ వారి ప్రొడక్ట్స్ ను వాడిన మిరప పొలంను వెస్టీజ్ కంపెనీ అధికారులు పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రొడక్ట్స్ వాడటం వలన పంట ఏపుగా పెరిగి, పచ్చగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.

కంపెనీ అధికారులు వున్నం వెంకటేశ్వర్లు, పచ్చిపాల నాగయ్య, బి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కివర్ల పంచాయతీ తరగం గ్రామంలో రీ సర్వేపై గ్రామసభ

- **రైతులు, భూ యజమానులకు భూముల వివరాలపై అవగాహన కల్పించేందుకు సమావేశం**
- **జనసేన నాయకుడు డి దేముడు**





**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ :15**

అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ పరిధిలోని తరగం గ్రామంలో భూముల రీ సర్వేకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో పాటు జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియకు సంబంధించి గ్రామస్థులకు అవగాహన కల్పించడం, భూముల వివరాలను పరిశీలించడం, సర్వేకు సంబంధించిన అంశాలపై చర్చించడం వంటి విషయాల నేపథ్యంలో ఈ గ్రామసభ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన రికార్డులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, రీ సర్వే ప్రక్రియలో గ్రామస్థుల భాగస్వామ్యం అవసరమని ఈ సమావేశం ప్రాధాన్యతను తెలియజేస్తోంది.ఈ గ్రామసభలో విఆర్ఓ రామకృష్ణ పాల్గొనగా, జనసేన పార్టీ తరఫున పంచాయతీ నాయకులు దుంబరి దేముడు బి, సంజీవరావు, కర్రి శేష హాజరయ్యారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కోట నాగేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు. వీరితో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది కూడా గ్రామసభలో పాల్గొన్నారు.

భూముల రీ సర్వే అనేది గ్రామీణ ప్రాంత ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశం కావడంతో, సర్వే ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం అవసరం. భూముల సరిహద్దులు, రికార్డుల్లో ఉన్న వివరాలు, సర్వేకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులు అవగాహన కలిగి ఉండటం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ భూముల సర్వే కార్యక్రమాలు పారదర్శకంగా, గ్రామస్థులకు అర్థమయ్యే విధంగా సాగేందుకు రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల మధ్య సమన్వయం కీలకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో తరగం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం ద్వారా గ్రామానికి సంబంధించిన భూ సమస్యలు, రీ సర్వే ప్రక్రియపై చర్చించేందుకు అవకాశం కలిగింది. గ్రామస్థుల భూములకు సంబంధించిన వివరాల విషయంలో స్పష్టత ఉండేలా, సర్వే ప్రక్రియ సజావుగా ముందుకు సాగాలని స్థానికులు ఆశిస్తున్నారు.గ్రామస్థుల భూ హక్కులకు సంబంధించిన అంశాల్లో స్పష్టత, పారదర్శకత, అధికారుల సమన్వయం ఎంతో అవసరమని ఈ గ్రామసభ ప్రాధాన్యతను చాటిచెప్పింది.

# 4వ రోజు మహాచండి అవతారంలో కనకదుర్గ అమ్మవారు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 15;**

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలో దేవీ నవరాత్రులు సందర్భంగా 4వ రోజైన బుధవారం అమ్మవారు భక్తులకు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పాయసం, పానకం నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో నారబోయిన వెంకట్రావు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరుకు గర్వకారణం..!! ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ ప్రతిఫలం..!!

- **తైక్వాండోలో విద్యార్థినుల బంగారు, సిల్వర్ పతకాల విజయం**
- **ఎస్.కె. ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ క్రమశిక్షణకు, కృషికి, నిదర్శనం..!**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 15 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూర్ ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థినిలు తాడిపత్రిలో అక్టోబర్ 12, 13, 14 తేదీలలో 2026 సంవత్సరంలో జరిగిన.. "70వ ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో".. ఛాంపియన్‌షిప్‌లో రైల్వే కోడూరుకు చెందిన ఇద్దరు విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.

డి. మదీహా అండర్-14 విభాగంలో 3538 కేజీల కేటగిరీలో పోటీపడి గోల్డ్ మెడల్‌సాధించింది.మదీహా నారాయణ స్కూల్లో విద్యనభ్యసిస్తోంది.

టి.సోహిత అండర్-17 విభాగంలో 4952 కేజీల కేటగిరీలో పోటీపడి.. "సిల్వర్".. మెడల్ సాధించింది. సోహిత విక్టరీ స్కూల్‌లో విద్యనభ్యసిస్తోంది. ఈ విజయాలు విద్యార్థినుల కృషికి, పట్టుదలకు, క్రమశిక్షణకు నిదర్శనం. వీరి విజయం రైల్వే కోడూరు పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, శిక్షణ అందించిన కోచ్‌కు అభినందనలు.

ఈ విద్యార్థినులకు శిక్షణ అందించిన.. "కోచ్ షేక్ మౌలా".. ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ, రైల్వే కోడూరు . భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నాము.

మన ప్రాంతపు యువ క్రీడాకారులను ప్రోత్సహిద్దాం వారి విజయాలకు తోడ్పడదాం!

# ఒంటిమిట్ట ఎంపీపీ పదవి బీసీ జనరల్ జడ్పీటిసి ఎస్ సి మహిళకు కేటాయింపు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15:**

ఒంటిమిట్ట మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిమిట్ట మండల అధ్యక్ష పదవి బిసి జనరల్ కు రిజర్వాయింది జడ్పీటిసి ఎస్సి మహిళలకు రిజర్వుచేశారు. ఎంపీటీసీ స్థానాలకు అధికారికంగా వెలువడిన రిజర్వేషన్లులి

1) ఒంటిమిట్ట - ఓసి (జనరల్)
2) కొత్త మాధవరం - ఓసి (జనరల్)
3) గంగ పేరూరు. - ఓసి (జనరల్)
4) మంటపంపల్లి - ఓసి (మహిళ)
5) సాలాబాదు - ఓసి (మహిళ)
6) రాచగుడిపల్లి - బీసీ (జనరల్)
7) చింతరాజుపల్లి - బిసి (మహిళ)
8) నరవకాటి పల్లి - ఎస్సీ (జనరల్)
9) పెన్న పేరూరు - ఎస్సీ (మహిళ) రిజర్వ్ చేశారు

ఒంటిమిట్ట మండలంలోని 13 పంచాయతీల సర్పంచ్ స్థానాలకు ఫార్ములా ప్రకారం అంచనా వేసి గెజిటెడ్ అనుమతికి పంపిన రిజర్వేషన్లు

1) ఒంటిమిట్ట - ఓసి(జనరల్)
2) కొత్త మాధవరం - ఓసి(జనరల్)
3)సాలాబాదు - ఓసి(జనరల్)
4) మంటపంపల్లి - ఓసి(మహిళ)
5) పెన్న పేరూరు - ఓసి(మహిళ)
6) గొల్లపల్లి - ఓసి(మహిళ)
7) రాచగుడిపల్లి - ఓసి(మహిళ)
8) కోనరాజు పల్లి - బిసి(అన్ రిజర్వడ్)
9) చింతరాజుపల్లి - బిసి(అన్ రిజర్వడ్)
10) కొండమాచపల్లి. - బిసీ( మహిళ)
11) గంగ పేరూరు - ఎస్సీ(అన్ రిజర్వడ్)
12) నరవకాటి పల్లి - ఎస్సీ ( జనరల్)
13) నడింపల్లి - ఎస్సీ (మహిళ)

సర్పంచుల రిజర్వేషన్ కు సంబంధించి గెజిటెడ్ కాపీ అధికారికంగా ప్రకటించాల్సింది.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాంకు ఘన నివాళి.




**నెల్లూరు, అక్టోబర్ 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

రూరల్ పరిధిలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేష కృషి చేసి, భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యంగా యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కె. సునీత, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ జి. సుజయ్ కుమార్ తదితరులు పాల్గొని డాక్టర్ అబ్దుల్ కలాంకు ఘన నివాళులర్పించారు

# చంద్రపురి కాలనీ డివిజన్ లో పర్యటించిన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్





**జవహర్ నగర్: జన సముద్రం అక్టోబర్ 15**

చంద్రపురి కాలనీ డివిజన్ 02 పరిధిలోని పాతబస్తీలో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ... డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో డివిజన్ లో అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అభివృద్ధికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సాయి కృష్ణ ( మిట్టు), నర్ర మహేష్, ప్రవీణ్ గౌడ్, పి.వెంకటేష్, అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అలంకరణకు రామచంద్ర రెడ్డి 35000 వితరణ



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15**

లక్కీరెడ్డిపల్లి విశ్వభారతి స్కూల్ వద్ద వున్నా సర్వమాంగళదేవి కీ ఎంఎల్ రామచంద్రారెడ్డి వారి ధర్మపత్ని వెంకట గిరిజమ్మ సర్వమంగళ దేవి అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం కోసం 35 వేల రూపాయలు అమ్మవారికి సమర్పించారు అర్చకులు హరి మాట్లాడుతూ రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు అమ్మవారి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదిస్తూ శ్రీహరి స్వామి శతమానం భవతి శతమైశ్వర్యం భవతి శతాయుష్మ పురుషంద్రియే ఆయుష్ దేవేంద్రియే ప్రతితిష్ఠతి రేలాకు గోత్ర దినదినాభివృద్ధిరస్తు అని తెలిపారు

## బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం: క్రాఫ్

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ నూజివీడు / అక్టోబర్ 15**




ఏలూరు జిల్లా నూజివీడు మండలం పోరెడ్డిపల్లి గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాల్య వివాహ వ్యతిరేక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రాఫ్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ... గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 లేదా మహిళా సంరక్షణ అధికారి, పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించాలని కోరారు. బాల్యంలో వివాహం చేస్తే విద్య, ఆరోగ్యం, అభివృద్ధిని కోల్పోతారని తెలిపారు. కమ్యూనిటీ సోషల్ వర్కర్ కందుల కృష్ణవేణి మాట్లాడుతూ... బాల్య వివాహం చట్టరీత్యా నేరమన్నారు. గ్రామస్తులతో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్డీఎఫ్ రాజేష్ బాబు, చిట్టిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొదటి సెమీ ఫైనల్ లో కారంపూడి సూపర్ కింగ్స్ ఘన విజయం






**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15**

మాచర్ల నియోజకవర్గం లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా నేడు జరిగిన మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్ (మ్యాచ్ నెం. 29) లో కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు ఘన విజయం సాధించింది.

ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల మరియు కారంపూడి సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ కు దుర్గి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జానకిరామయ్య ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు.

టాస్ అనంతరం మొదట బ్యాటింగ్ చేసిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్టు కారంపూడి బౌలర్ల ధాటికి తట్టుకోలేక 17.3 ఓవర్లలో 56 పరుగులకే ఆలౌట్ అయింది.

అనంతరం 57 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు దూకుడుగా ఆడింది. కేవలం 6 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 59 పరుగులు చేసి విజయాన్ని సొంతం చేసుకుని ఫైనల్ కు దూసుకెళ్లింది.

అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా రాణించిన కారంపూడి సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన వెంకటేష్ కు దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య బహుమతిని అందజేశారు.

## కోడిగుడెంలో వైసీపీ మండల నాయకుల సమీక్ష



ద్వారకాతిరుమల మండల వైసీపీ నాయకులతో సమీక్ష



సీనియర్ నాయకుడుకి ఐడెంటి కార్డు అంద జేస్తున్న మాజీ హోం మంత్రి తానేటి వనిత

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 15/ద్వారకా తిరుమల**

త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కోడిగుడెం గ్రామంలో ద్వారకా తిరుమల మండల వైసిపి నాయకులతో గురువారం కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, గ్రామ స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతంపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల మాజీ టౌన్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకటరావుకు మాజీ హోం మంత్రి తానేటి వనిత పార్టీ అధికారిక ఐడెంటిటీ కార్డును అందజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మండల ముఖ్య నేతలు, స్థానికనాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**

ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లలో పని చేస్తున్న హమాలీలకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ తో కలిసి హమాలీలకు దసరా బోనస్‌తో పాటు రెండు జతల యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ హమాలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పండుగ బోనస్, యూనిఫాంలను అందించడం జరిగిందని, ఎంఎల్ఎస్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీల సేవలను గుర్తిస్తూ ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల జాబితాలో విఎస్‌యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావుకు చోటు

**నెల్లూరు, అక్టోబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



నెల్లూరు రూరల్ పరిధిలో ఉన్నవిక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో గుర్తింపు పొందారు. ఢిల్లీలోని ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీలో అప్లైడ్ ఫిజిక్స్ విభాగంలో పరిశోధనలతో గుర్తింపు పొందిన ఆయనకు ఈ ఘనత దక్కడం పట్ల విద్యావేత్తలు, పరిశోధకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్సెవియర్ , ఐయోనిడిస్, రూపొందించిన 2026 వెర్షన్ 9 పరిశోధనా డేటా ఆధారంగా, 2025 సంవత్సరానికి సంబంధించిన సైటేషన్ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ గుర్తింపు లభించింది. 2025 సంవత్సరం వరకు ఆయన మొత్తం 256 పరిశోధనా ప్రచురణలు చేశారు. 2025లో ఆయన పరిశోధనలకు 1,395 సైటేషన్లు లభించగా, స్వీయ సైటేషన్లను మినహాయించినా 1,068 సైటేషన్లు నమోదయ్యాయి. ఆయన హెచ్-ఇండెక్స్ 15గా ఉంది. ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ పరిశోధనా రంగంలో భాగంగా అప్లైడ్ ఫిజిక్స్‌లో ఆయన చేసిన పరిశోధనలకు ఈ గుర్తింపు లభించింది. సంబంధిత ఉపవిభాగంలో 3,23,282 మంది శాస్త్రవేత్తలలో 2,144వ స్థానం సాధించడం విశేషం. ఆచార్యఅల్లంశ్రీనివాసరావుకుఅంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి, పరిశోధనా రంగానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘనత విద్యార్థులు, యువ పరిశోధకులకు స్ఫూర్తినిస్తుందని పేర్కొంటున్నారు.

## గుంతలు, రాళ్లతో అధ్వానంగా మారిన రోడ్డు.

**- అవస్థలు పడుతున్న ప్రజలు**
**- మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల వేడుకోలు.**
**- ప్రమాదకరంగా మారిన రహదారిపై ప్రయాణం.**



**కుందుర్పి, అక్టోబర్ 15, జనసముద్రం న్యూస్:**

కుందుర్పి చెకపోస్ట్ వద్ద నుంచి నిజవల్లి గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఎక్కడ చూసినా కంకర రాళ్లు దర్శనమిస్తుండటంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డు పొడవునా రాళ్లు, గుంతలు ఉండటంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసినప్పుడు రహదారి మరింత అధ్వానంగా మారే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే కీలకమని, అలాంటి రోడ్లను పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొంటున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై మట్టి, మొరం వేసి గుంతలను పూడ్చడంతో పాటు రోడ్డును చదును చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు

**నెల్లూరు, అక్టోబర్ 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా ఎస్‌పీ డా. అజిత వెజెండ్ల, ఆదేశాలతో శక్తి యాప్, ఆపరేషన్ చిన్నారి తల్లి, ఆపరేషన్ దండాయనపై విస్తృత ప్రచారం మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్‌పి ఆదేశాలు మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సిహెచ్ .సౌజన్య సూచనలుతో నెల్లూరు నగరంలో శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో,పరిధిలో,శక్తి టీం ల ఆధ్వర్యంలో,నెల్లూరు రూరల్ శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో శక్తి యాప్ రిజిస్ట్రేషన్,అవగాహన కార్యక్రమం మరియు ,ఆత్మకూరు సబ్ డివిజన్ శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో, అవగాహన కార్యక్రమం , గూడూరు శక్తి టీమ్స్ ఆధ్వర్యంలోమరియు కావలి శక్తి టీమ్స్ ఆధ్వర్యంలో బస్టాండ్, రైల్వేస్టేషన్ నందు శక్తి యాప్ రిజిస్ట్రేషన్, ఆపరేషన్ చిన్నారి తల్లి మరియు ఆపరేషన్ దండాయన మరియు మహిళలు, పిల్లలకు సంబందించిన చట్టాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా ప్రత్యేక శక్తి బృందాలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలలో మహిళలు, విద్యార్థినులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి.

ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానం, యాప్‌లోని భద్రతా ఫీచర్లు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే విధానం మరియు యాప్ ద్వారా పోలీసులు తక్షణ సహాయం అందించే విధానాన్ని ప్రజలకు వివరించారు. ఆపద సమయంలో శక్తి యాప్‌ను వినియోగించడం ద్వారా వేగవంతమైన పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు.

అదేవిధంగా బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిరోధం, పోక్సో చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నారుల రక్షణ కుటుంబ బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం బాధ్యత. అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు.



అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 112, చిన్నారుల రక్షణ మరియు సహాయం కోసం 1098, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు.

మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖ అందిస్తున్న భద్రతా సేవలు, సాంకేతిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పీ డాక్టర్. అజిత వేజెండ్ల, ప్రజలకు పిలుపునిచ్చారు.

## చెరువులో పడి కానిస్టేబుల్ మృతి

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15, 2026:**

చెన్నూరు మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన సమ్మయ్య తండ్రి పేరు ఐలయ్య వయసు 43 సంవత్సరాలు అను వ్యక్తి, నీల్వాయి పోలీస్ స్టేషన్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడని, మృతుడు వీరబోయిన సమ్మయ్య కు ప్రతిరోజు ఉదయం వాకింగ్ వెళ్లి బహిర్భూమికి వెళ్లడం అలవాటు. రోజులాగే ఈరోజు అనగా తేదీ 15- 10-2026 రోజున ఉదయం 5గంటలకు ఇంటి నుండి యధావిధిగా సమ్మయ్య వాకింగ్ మరియు



బహిర్భూమికి ఇంటినుండి వెళ్లినాడు. 7 గంటలైనా సమ్మయ్య ఇంటికి రాక పోయే సరికి అతని గురించి అతని భార్య మరియు కుటుంబ సభ్యులు ఊర్లో వెతుకుతుండగా. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దుగ్నేపల్లి గ్రామ శివారు గల నక్కకుంట చెరువులో మృతుడు చనిపోయి ఉన్నాడు. మృతుడు బహిర్భూమికి చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఈత రాక నీటిలో మునిగి చనిపోయాడు. మృతుడు భార్య వీరబోయిన దీప్తి, సమ్మయ్య, వయస్సు 30 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు ఎస్సై, శ్యామ్ పటేల్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్టోబర్ 21 నుంచి ద్వారకా తిరుమలలో తిరు కల్యాణోత్సవాలు

**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 15/ద్వారకా తిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆశ్వయుజ మాస తిరు కల్యాణోత్సవాలు అక్టోబర్ 21 నుంచి 28 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు.

ఉత్సవాల వివరాలు:

- అక్టోబర్ 21: ఉదయం 10.30 గంటలకు స్వామి వారిని పెండ్లి కుమారుడిగా, అమ్మవారిని పెండ్లి కుమార్తెగా చేయడం, రాత్రి 7 గంటలకు గజ వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 22: రాత్రి 9 గంటలకు ధ్వజారోహణ, హంస వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 23: ఉదయం 7 గంటలకు సూర్యప్రభ, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 24: ఉదయం 7 గంటలకు హనుమద్వాహనం, రాత్రి 7 గంటలకు ఎదురుకోలు, వెండి శేష వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 25: ఉదయం 7 గంటలకు సింహ వాహనం, రాత్రి 8.30 గంటలకు తిరు కల్యాణ మహోత్సవం, అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 26: రాత్రి 7.30 గంటలకు రథోత్సవం.
- అక్టోబర్ 27: ఉదయం 10.30 గంటలకు చక్రస్నానం, రాత్రి 9 గంటలకు ధ్వజావరోహణ, అశ్వ వాహనంపై గ్రామోత్సవం.
- అక్టోబర్ 28: ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం,



వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పుష్పయాగంతో ఉత్సవాల ముగింపు.

ఈ ఉత్సవాల సందర్భంగా అక్టోబర్ 21 నుంచి 28 వరకు నిత్యార్జిత కల్యాణాలు, ఇతర ఆర్జిత సేవలు, ఆన్ లైన్ సేవలు రద్దు చేసినట్లు ఈవో తెలిపారు.